# Fourth India-Japan Cyber Dialogue

June 30, 2022

## భారత్-జపాన్ నాలుగో విడత సైబర్ చర్చలు

జూన్ 30, 2022

1. భారత్-జపాన్ నాలుగో విడత సైబర్ చర్చలను 2022 జూన్ 30న భారత్ వర్చువల్‌గా నిర్వహించింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)లోని సైబర్ దౌత్య విభాగం జాయింట్ సెక్రటరీ శ్రీమతి మువాన్పుయ్ సైయావి నేతృత్వం వహించగా, జపాన్ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఓఎఫ్ఏ) సైబర్ పాలసీ ఇన్‌ఛార్జ్, అంబాసిడర్ శ్రీ యుటాకా అరిమా సారథ్యం వహించారు.

2. భారతీయ ప్రతినిధి బృందంలో ఎంఈఏ, హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ), రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఓడీ), జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్ (ఎన్ఎస్‌సీఎస్), ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఎంఈఐటీవై), టెలీకమ్యూనికేషన్ల విభాగం (డాట్), భారతీయ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్-ఇన్) మరియు జాతీయ కీలక సమాచార మౌలికసదుపాయాల భద్రతా కేంద్రం (ఎన్‌సీఐఐపీసీ) నుండి సీనియర్ అధికారులు ఉన్నారు. జపాన్ ప్రతినిధి బృందంలో అంతర్గత వ్యవహారాలు మరియు కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ (ఎంఐసీ)లోని సైబర్ భద్రతకు సంబంధించి సంఘటన సంసిద్ధత మరియు వ్యూహం యొక్క జాతీయ కేంద్రం అలాగే రక్షణ శాఖ, ఆర్థిక, వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ (ఎంఈటీఐ) ఇంకా ఎంఓఎఫ్ఏ నుండి సీనియర్ అధికారులు ఉన్నారు.

3. సైబర్ భద్రతా సహకారానికి సంబంధించిన ముఖ్యమైన విభాగాల గురించి ఇరు పక్షాలు చర్చించాయి అలాగే 5జీ టెక్నాలజీతో సహా సైబర్ భద్రత మరియు ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూకేషన్స్ (ఐసీటీలు) సంబంధిత రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షించాయి. సైబర్ రంగంలో తాజా పరిణామాల గురించి అలాగే ఐక్యరాజ్యసమితి (యూఎన్) మరియు ఇతర బహుళపక్ష ఇంకా ప్రాంతీయ వేదికల్లో సైబర్ సంప్రదింపుల సందర్భంగా పరస్పర సహకారం గురించి ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నాయి.

4. తదుపరి విడత భారత్-జపాన్ సైబర్ చర్చలను 2023లో పరస్పరం అనుకూలమైన తేదీలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**జూన్ 30, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.